క్లుప్తంగా

కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడి నియామకం



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాధు మధుసూదన్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు మధుసూదన్‌రెడ్డికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి మాట్లాడారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్‌కు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌కు రాణా ప్రతాప్‌రెడ్డి రాజీనామా

నర్సంపేట : బీఆర్ఎస్ యూత్ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసినట్లు మంగళవారం ప్రకటించారు. ఎన్నికలకు ముందు బీజేపీలో కొనసాగిన రాణా ప్రతాప్‌రెడ్డి నర్సంపేట నుంచి టికెట్ ఆశించి అప్పటి బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రేవూరి ప్రకాశ్‌రెడ్డితో విభేదించారు. బీజేపీ కార్యాలయంలో కొందరు నాయకులతో గొడవకు దిగిన సందర్భంగా రాణాను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో చేరిన రాణా తిరిగి బీజేపీలో చేరేందుకు నిర్ణయించుకుని బీఆర్ఎస్‌కు రాజీనామా చేసినట్లు తెలిసింది.

దుప్పట్ల పంపిణీ



రాయపర్తి : మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో డీడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులు, ఒంటరి మహిళలకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవాణా శాఖ డీటీసీ పురుషోత్తం హాజరై మాట్లాడారు. స్వచ్ఛంద సంస్థ ద్వారా 20 మందికి దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఐత బ్రహ్మం, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు ఐత సంపత్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామానికి చెందిన తాళ్ల నర్సమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి ఎస్ఆర్ఆర్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి గ్రామస్తుల ద్వారా క్వింటా బియ్యం సాయంగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంఘం డైరీ, క్యాలెండర్ల ఆవిష్కరణ



నర్సంపేట : పెన్షనర్స్ అసోసియేషన్ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను పట్టణంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఏటీఓ బెనర్జీ, ఆడిటర్ విష్ణుకుమార్ మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఏటీఓ బెనర్జీ మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇన్‌కమ్ టాక్స్‌పై అనుమానాలు నివృత్తి చేశారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రు సుధీర్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెలిదొజు రామ మనోహర్ మాట్లాడారు. పెన్షనర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సదానందం, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కేశోజు లక్ష్మణ్, బ్లూచిప్ హనుమకొండ మేనేజర్ లింగాల రఘుపతి, ఖిలా వరంగల్ యూనిట్ అధ్యక్షుడు నర్సింహరాములు, సభ్యులు అంబటి రాజెల్లు, కక్కెర్ల కృష్ణమూర్తి, అక్కపెల్లి శ్రీనివాస్, కడారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి ఒకరి బహిష్కరణ

చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన బొంత శ్రీనును కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీను పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న క్రమంలో చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. శ్రీనుకు ఇక నుంచి పార్టీకి సంబంధం లేదని స్పష్టం చేశారు.

మహాత్ముడికి ఘన నివాళి



నర్సంపేట : మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



నల్లబెల్లి : గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు



నెక్కొండ : గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేటలో..



ఖానాపురం : బుధరావుపేటలో..

నర్సంపేట : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ అధ్యక్షతన మహాత్మాగాంధీ 76వ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మగాంధీ చిత్రపటానికి టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రామానంద్, రవీందర్‌రావు, శ్రీనివాస్ మాట్లాడారు. దేశానికి మహాత్మాగాంధీ అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనె పద్మ, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఓబీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తుమ్మలపల్లి సందీప్, పట్టణ ఉపాధ్యక్షుడు జూలపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బక్కి అశోక్ పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నాయకులు గోరంట్ల వీరయ్య, కుసుమ చెన్నకేశవులు, బొమ్మెరబోయిన రమేశ్, బానోతు శంకర్, కక్కెర్ల నాగయ్య, ఈదునూరి సాయికృష్ణ, కదురు సాంబయ్య, కునుసోతు శంకర్, జన్ను రవి, రామారపు రాము పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో మహాత్మగాంధీ విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల జగన్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నాయకుడు చెడిపాక ఉపేందర్ పూలమాల వేసి నివాళులర్పించారు. కొత్తూరు, ధర్మరావుపేట, ఖానాపురం, తదితర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలు, మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మగాంధీ వర్ధంతి నిర్వహించారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి సంఘం సీనియర్ నాయకుడు గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రయాణికులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు మురికి రవీందర్, నాయకులు నీల శ్రీనివాస్, గంగిశెట్టి నాగభూషన్, పురాం సతీశ్, శివనాత్రి శ్రీనివాస్, రామిని వెంకన్న, నాగరాజు, బచ్చు కిరణ్, రేవూరి నర్సింహారెడ్డి, గన్నెబోయిన చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తాళ్లపెల్లి నర్సయ్యగౌడ్, నాయకులు నన్నెబోయిన రమేశ్, మంచాల సదయ్య, కుండె కుమారస్వామి, కందిక ప్రవీణ్, ఈర్యనాయక్, ఆవుల రాములు, కుమారస్వామి, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధిలో ఎనలేని కృషి



వర్ధన్నపేట : మాట్లాడుతున్న ఎంపీపీ అప్పారావు



పర్వతగిరి : సర్పంచ్‌లతో ఎంపీడీఓ, తదితరులు

● సర్పంచ్‌లకు ఘనసన్మానం

వర్ధన్నపేట : పల్లెల అభివృద్ధిలో సర్పంచ్‌లు ఎనలేని కృషి చేశారని ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి తెలిపారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ రాజ్యలక్ష్మి అధ్యక్షతన సర్పంచ్‌లను శాలువాలు, పూలమాలలతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ అప్పారావు, జెడ్పీటీసీ భిక్షపతి హాజరై మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో సర్పంచ్‌లుగా గ్రామాల అభివృద్ధి చొరవ చూపారంటూ అభినందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయసాగర్, తదితరులు పాల్గొన్నారు.

సేవలతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు

పర్వతగిరి : ప్రజలకు అందించే సేవలతోనే ప్రజాప్రతినిధులకు గుర్తింపు లభిస్తుందని తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ చక్రాల సంతోశ్‌కుమార్ తెలిపారు. మండలంలోని ఎంపీడీఓ కార్యాలయ సభా ప్రాంగణంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో జీపీడీపీ, పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం నిర్వహించిన సమావేశం అనంతరం పదవీ కాలం పూర్తి చేసుకున్న సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ లూనావత్ కమల పంతులు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా తహసీల్దార్ వెంకటస్వామి హాజరై మాట్లాడారు. గడచిన ఐదేళ్లలో సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి మండలాన్ని అగ్రస్థానంలో నిలిపారని చెప్పారు. అభివృద్ధికి సహకరించిన సర్పంచ్‌లకు ఎంపీడీఓ సంతోశ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్ మాట్లాడుతూ సర్పంచ్‌లు గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడాన్ని అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, ఎంపీఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

‘సఖి’తో బాధిత మహిళలకు సాంత్వన



సఖి సేవల పోస్టర్‌ను ప్రదర్శిస్తున్న శ్రీలత, తదితరులు

గీసుకొండ : గృహహింస, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్న బాధిత మహిళలకు సఖి కేంద్రాల ద్వారా సాంత్వన లభిస్తుందని నిర్వాహకురాలు వల్లె శ్రీలత తెలిపారు. మండలంలోని కోనాయిమాకులలోని ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో సీఏలతో మంగళవారం నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. సమాజంలో మహిళలు, బాలికలపై అనేక అఘాయిత్యాలు చోటు చేసుకుంటున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. గృహహింస, హక్కులు, చట్టాలు తదితర అంశాలపై అవగాహన కలిగించారు. మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సఖి సెంటర్ కృషి చేస్తోందని తెలిపారు. బాధిత మహిళలు, బాలికలు హెల్ప్‌లైన్ 181, 100 నంబర్లకు ఫోన్ చేసి సాయం పొందాలని చెప్పారు. అనంతరం సఖి సేవలు తెలిపేలా ముద్రించిన పోస్టర్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏపీఎం సురేశ్‌కుమార్, కౌన్సిలర్ సుధ పాల్గొన్నారు.

కేన్సర్ బాధిత విద్యార్థికి సాయం



గీసుకొండ : గ్రేటర్ వరంగల్ నగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం ప్రాంతానికి చెందిన మాదరపు వేణుమాధవ్ కొడుకు, ప్రతిభ స్కూల్ 5వ తరగతి విద్యార్థి ఫణీంద్ర బ్లడ్ కేన్సర్‌తో బాధపడుతుండగా వైద్యం కోసం ఎస్ఆర్ డట్టన్ స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు రూ.1.23 లక్షల సాయాన్ని అందజేశారు. ఈ మేరకు ఎస్ఆర్ విద్యా సంస్థల ప్రతినిధులు మనోజ్, కవితరెడ్డి, హెచ్ఎం నాగరాజు చేతుల మీదుగా ఫణీంద్ర తండ్రి వేణుమాధవ్‌కు నగదు అందజేశారు. కాగా వేణుమాధవ్ సైతం క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఫణీంద్ర, వేణుమాధవ్ ఇద్దరూ హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

నులిపురుగుల నివారణ తప్పనిసరి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ ప్రకాశ్‌రావు

ఖానాపురం : పిల్లల్లో నులి పురుగుల నివారణ తప్పనిసరి అని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, డాక్టర్ జ్యోతి, కల్పన తెలిపారు. నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వారు మాట్లాడారు. ఫిబ్రవరి 12 నాటికి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని చెప్పారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, అంగన్‌వాడీ పాఠశాలల్లో మాత్రలు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అనంతరం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైద్యులు రాకేశ్, సునీత, సిబ్బంది సత్యం, రామలింగయ్య, దేవిక, శ్రీలత, రాంప్రసాద్‌రెడ్డి, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఏడీఏ అక్రమాలపై విచారణ చేయాలని వినతి



నర్సంపేట : వ్యవసాయ శాఖ ఏడీఏ తోట శ్రీనివాసరావు అవినీతి అక్రమాలపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర ఆనంద్ డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలోని బృందం స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేసింది. అనంతరం ఆనంద్ మాట్లాడారు. మూడేళ్ల క్రితం ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా రైతుల నుంచి మొక్కజొన్నలును కొనుగోలు చేయగా ఆయా కొనుగోలు సెంటర్ల వద్ద ఏడీఏ ఆధ్వర్యంలో ఏఈఓలను పెట్టి మక్కలు సరిగా లేవని కుంటిసాకులు చెప్పి రైతులను ఇబ్బందులకు గురి చేసి బస్తాకు 2–3 కిలోల వరకు కాంటా ఎక్కువ పెట్టించాడని ఆరోపించారు. రైతులు సొంత డబ్బులతో గన్నీ సంచులు కొనుగోలు చేసుకొని సెంటర్ నుంచి సొంత ఖర్చుతో రవాణా చేసుకొని ప్రభుత్వ అధికారులు కేటాయించిన గోదాములకు తరలించినా ప్రభుత్వం రైతుల గన్నీ సంచుల డబ్బులు, రవాణా చార్జీలను మార్క్‌ఫెడ్ అధికారులకు చెల్లించిందని తెలిపారు. మార్క్‌ఫెడ్ అధికారులతో ఏడీఏ శ్రీనివాసరావు కుమ్మక్కై డబ్బులను రవాణా కాంట్రాక్టర్ ఖాతాలో జమ చేయించారని ఆరోపించారు. ఏడీఏ శ్రీనివాసరావు కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడ్డాడని చెప్పారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఈర్ల పైడి, నాయకులు భూమా అశోక్, ఈరెల్లి రాంచందర్, శివరాత్రి కుమార్, అజ్మీర పూల్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాబోధనలో మెళకువలు కీలకం



ప్రొజెక్టర్‌ను ప్రారంభిస్తున్న ఎంఈఓ రత్నమాల

ఖానాపురం : ఉపాధ్యాయులు విద్యాబోధనలో మెళకువలు పాటించడం కీలకమని ఎంఈఓ రత్నమాల తెలిపారు. విద్యార్థులకు వినూత్న రీతిలో అర్థమయ్యేలా బోధించాలని ఆమె సూచించారు. మండలంలోని ధర్మరావుపేటలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్‌ను మంగళవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా బోధనలో నూతనత్వాన్ని జోడించాలని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో డిజిటల్ బోధన విద్యార్థులకు చాలా అవసరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై ఆసక్తి కలిగించేలా కృషి చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. సాంకేతికతను వినియోగించుకుని సులభమైన పద్ధతిలో విద్యార్థులకు బోధించాలని చెప్పారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్కులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బీరయ్య, ఉపాధ్యాయులు కరుణాకర్, శోభారాణి, రాజేశ్‌రెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

‘మతోన్మాదంతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం’

నర్సంపేట : మనువాద మతోన్మాదంతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం పొంచి ఉందని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ ఆందోళన వెలిబుచ్చారు. కమ్యూనిస్ట్ కోఆర్డినేషన్ కమిటీ (సీసీసీ) ఆధ్వర్యంలో ×ముంచుకొస్తున్న మతోన్మాద మనువాద ముప్పు–లౌకిక శక్తుల పాత్ర× అంశంపై పట్టణంలోని ఓంకార్ భవన్‌లో జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో రమేశ్ మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ పాలనలో దేశ ప్రజాస్వామ్యం, వ్యక్తి స్వేచ్ఛ, హక్కులు పెనుప్రమాదంలో చిక్కుకున్నాయని చెప్పారు. ఎన్నికల లబ్ధి కోసం ఫాసిజాన్ని రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. జాతీయోద్యమ నేతగా గుర్తింపు పొందిన మహాత్మ గాంధీని చంపిన గాడ్సేను దేశ భక్తుడిగా చిత్రీకరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అపహాస్యం పాల్జేస్తోందని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం ప్రజాసమస్యలను విస్మరించి కార్మిక, కర్షక హక్కులను కాలరాస్తూ దేశ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ సంపన్నులకు కట్టబెడుతోందని చెప్పారు. సమావేశంలో ఏఐఎఫ్‌డీవై రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద రవి, ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యుడు నాగెల్లి కొమురయ్య, బీఎల్ఎఫ్ వరంగల్ తూర్పు నియోజకవర్గ కన్వీనర్ ఐతం నాగేశ్, ఏఐటీయూసీ జిల్లా నాయకుడు ఎగ్గెని మల్లికార్జున్, యువజన సంఘం నాయకుడు పరిమళ గోవర్ధన్‌రాజు, ఏఐఎఫ్‌డీడబ్ల్యూ నాయకులు అన్నెబోయిన ప్రేమలత, అంగడి అనూష, రేణుక, తదితరులు పాల్గొన్నారు.

లక్కమారికాపు సంఘం కార్యవర్గం ఎన్నిక

చెన్నారావుపేట : మండలంలోని ఖాదర్‌పేట గ్రామంలో లక్కమారి సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా కూస కుమారస్వామి, ఉపాధ్యక్షుడుగా కొనుకటి రాజు, ప్రధాన కార్యదర్శిగా కూస రవికుమార్, పాలకవర్గ సభ్యులుగా సింగిరెడ్డి ప్రతాప్, పెండ్లి కుమారస్వామి, పెండ్లి రాజశేఖర్, సింగిరెడ్డి సురేశ్, రాజేందర్, కరుణాకర్, రాజేందర్, పెంతల రాజు, నవీన్, కొమురవెల్లి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు కూస రాజయ్య, గూడ రాజిరెడ్డి, అనుముల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు



వర్ధన్నపేట : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పలువురు విద్యార్థులకు సభ్యత్వం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన వసతి కల్పించాలని, భవన నిర్మాణం చేపట్టాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు ఇస్లావత్ కల్యాణ్, సమీర్, నాగరాజు, రాంచరణ్, రాజు, మోక్షిత్, అనూష, పల్లవి, రుచిత తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన అవసరం



సంగెం : మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి



రాయపర్తి: మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్



వర్ధన్నపేట : మాట్లాడుతున్న తహసీల్దార్

సంగెం : రాజ్యాంగం కల్పించిన పౌరహక్కులపై సమాజంలోని ప్రతీఒక్కరికీ అవగాహన అవసరమని ఎంపీపీ కళావతి తెలిపారు. పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా మండలంలోని కుంటపల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలు విద్యావంతులైతే సమాజంలోని అందరికీ రాజ్యాంగ ఫలాలు సమానంగా అందుతాయని చెప్పారు. కులమతాలకు అతీతంగా ప్రజలు కలిసిమెలిసి జీవించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్, సర్పంచ్ కావటి వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి వాజీద్ హమ్మద్ పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని శివరామపురం (ఆర్ అండ్ ఆర్ కాలనీ)లోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడారు. ప్రజాసమస్యలను నేరుగా తెలుసుకోవడం కోసమే పౌరహక్కుల దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిషన్, సర్పంచ్ చెడుపాక కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి వీరేందర్‌నాయక్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లిలో నిర్వహించిన సదస్సుకు తహసీల్దార్ విజయసాగర్ హాజరై మాట్లాడారు. రాజ్యాంగం కులమతాలకు అతీతంగా ప్రజలకు అనేక పౌరహక్కులు కల్పించిందని చెప్పారు. వాటి పరిరక్షణ కోసం చట్టం ఏర్పాటైందని తెలిపారు. అంటరానితనం నేరమన్నారు.

సైన్స్‌తోనే సమగ్రాభివృద్ధికి బాటలు



విద్యార్థులను అభినందిస్తున్న శ్రావణ్‌కుమార్

నెక్కొండ : సైన్స్‌తో సమగ్రాభివృద్ధికి బాటలు పడతాయని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) జిల్లా బాధ్యుడు, చెకుముకి మండల కన్వీనర్ బూర్గుపల్లి శ్రావణ్‌కుమార్ తెలిపారు. చెకుముకి మండల స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన సహజల్ యోధన్ శాస్త్రీ, సర్వన్‌కుమార్, విశాల్‌లను మండల కేంద్రంలోని గౌతమి విద్యానికేతన్ హైస్కూల్‌లో మంగళవారం ఆయన అభినందించి మాట్లాడారు. మండల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు మంగళవారంతో ముగిశాయని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికవడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అనంతుల కల్పన, కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ఉపాధ్యాయులు దయాకర్, మధూకర్‌రెడ్డి, అజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సౌజన్య

నర్సంపేట రూరల్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి సౌజన్య ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ పరిధిలోని ఆశ్రమ హైస్కూళ్లు, హాస్టళ్లలోని కుక్‌లకు, ఇతర సిబ్బందికి పట్టణంలోని సర్వాపురం గిరిజన హాస్టల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ఆశ్రమ పాఠశాలలు, హాస్టళ్లలోని కుక్, ఇతర సిబ్బందికి సీజనల్ వ్యాధులు, ఆహార భద్రత చర్యలపై అవగాహన అవసరమని చెప్పారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లోని సమస్యలు పరిష్కరించండి



విద్యార్థులతో మాట్లాడుతున్న నాయకులు

నర్సంపేట : గురుకులాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎఫ్‌డీఎస్, ఏఐఎఫ్‌డీడబ్ల్యూ, ఏఐఎఫ్‌డీవై జిల్లా కార్యదర్శులు జన్ను సాంబయ్య, వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని మైనార్టీ గురుకులాన్ని మంగళవారం సందర్శించి సమస్యలను అధ్యయనం చేశారు. అనంతరం వారు మాట్లాడారు. గురుకులాలు అద్దె భవనాల్లో ఉన్నాయని, క్రీడాస్థలం ఇతర కనీస సదుపాయాలు లేవన్నారు. లైబ్రరీ, ఇంటర్ ప్రాక్టికల్ ల్యాబ్‌లు సరిపడా లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.